క్లుప్తంగా

ఎస్ఐగా ఎంఏ ఖాదర్



మాగనూర్: ఎస్ఐగా ఎంఏ ఖాదర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. స్థానికంగా పనిచేస్తున్న మల్లేష్‌ను నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్‌కు బదిలీ చేశారు. మాహబూబ్‌నగర్ జిల్లా డీఎస్‌బీ కార్యాలయం నుంచి ఎంఏ ఖాదర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. అంతకుముందు ఎస్ఐ ఎస్పీ యోగేష్‌గౌతంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

బీరప్ప స్వామి పల్లకీ సేవ



మరికల్: బీరప్ప స్వామి బండారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆదివారం నిర్వహించిన పల్లకి సేవలో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప స్వామి బండారోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా పాత ఆలయం నుంచి కొత్త స్వామివారి ఆలయం వరకు బీరప్ప స్వామిని ఊరేగింపుగా పల్లకిసేవ నిర్వహించారు. సోమవారం ఆలయ ఆవరణలో బండారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కుర్వకులస్తులు తెలిపారు.

అంబులెన్స్‌లో ప్రసవం



దామరగిద్ద: పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణి అంబులెన్స్‌లోనే ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కాన్‌కుర్తికి చెందిన శివమ్మ, పురిటినొప్పులతో బాధపడుతు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ధన్వాడ ఉన్న అంబులెన్స్ కాన్‌కుర్తికి చేరుకొని ఆస్పత్రికి తరలించే క్రమంలో నొప్పులు అధికం కావడంతో టెక్నీషియన్ సాయంతో తోటి మహిళలు కాన్పుచేశారు. మగబిడ్డకు జన్మనివ్వడంతో ఆరోగ్యంగా ఉన్న తల్లి బిడ్డలిద్దరికి పేట ఆస్పత్రికి తరలించి అడ్మిట్ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ సిబ్బంది భరత్, టెక్నీషియన్ అంజిలప్పను అభినందించారు.

సీసీ రోడ్లు నాణ్యతగా చేపట్టాలి


దామరగిద్ద: మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు నాణ్యతగా చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏఈలు పర్యవేక్షించి పనులు నాణ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులు పర్యవేక్షణ లేదన్నారు. ఇసుక, కంకర, నాసిరకం సిమెంట్‌లను వాడుతూ నాసిరకం పనులు చేపడితే ఫిర్యాదు చేస్తామన్నారు.

ప్రమాదకర మలుపు



మరికల్: కన్మనూర్ వెళ్లే రహదారిపై ఉన్న మలుపుల వద్ద సూచిక బోర్డులు లేక కొత్తగా వచ్చే వాహనదారులకు భయం పుట్టిస్తుంది. మరికల్, కన్మనూర్ గ్రామాల మధ్యన ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. ఎక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో తరచుగా బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొనడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు మలుపు వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్లను వేయించి, సూచిక బోర్డులు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

కోనేరు శుభ్రం చేసిన భక్తులు



నారాయణపేట రూరల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో గట్టు తిమ్మప్పస్వామి జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు భక్తులు ఆలయ ప్రాగంణంలోని కోనేరును శుభ్రం చేసే పనిలో నిమజ్ఞమయ్యారు. ఈ మేరకు.. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి పలువురు యువత ముళ్లపొదలు, చెత్తచేదారం తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, అంజప్ప, బన్నప్ప, రాజేందర్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, నర్సింహులు, చిన్నారెడ్డి, రాంరెడ్డి పాల్గొనారు.

యాసంగి వరికి తెగుళ్ల బెడద

- కొలుకోని వరి పంటలు
- మండలంలో 11, 236 ఎకరాల్లో వరిసాగు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు



తెగుళ్లతో ఎదుగుదల లేని వరి పంట (ఫైల్)

మరికల్: రెక్కాడితే కాని డొక్కాడని రైతుల పాలిట వరికి సోకిన తెగుళ్ల శాపంగా మారాయి. వాతావారణ పరిస్థితుల కారణంగా యాసంగి వరి పంటలకు తీవ్ర నష్టం కలిగింది. పంట నారుమళ్ల నుంచి నాటిన తర్వాత కూడా పంటలకు తెగుళ్ల బెడద వదలకపోవడంతో దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి వరి పంటలకు నష్టం కలిగిస్తున్న తెగుళ్లపై అవగాహన కల్పించాల్సింది ఎంతైనా ఉంది. మండలంలో కోయిల్‌సాగర్ ఆయకట్టుతోపాటు 11, 236 ఎకరాల్లో ఈ యాసంగిలో వరి సాగుచేశారు. సాగుకు అనువుగా ఉండే భూములను భూపరీక్ష చేసి పంటలను సాగు చేసుకోవాలని సలహాలు, సూచనలు వ్యవసాయ శాఖ అధికారులు ఇవ్వాల్సింది. క్షేత్రస్థాయిలో వ్యవసాధికారులు పర్యవేక్షణ లేక భూములపై రైతులకు అవగాహన లేక వేసిన పంటనే మళ్లి వేసి తీవ్రంగా నష్టపోతున్నారు. యాసంగిలో సాగు చేసిన వరి పంటలకు ప్రారంభంలోనే ఎర్ర, అగ్గి, సుడి తెగుళ్ల సోకడంతో ఫర్టిలైజర్ దుకాణాలో వ్యాపారులను నమ్మి మందులు తెచ్చి పిచికారి చేసిన తెగుళ్ల వదలడం లేదు. పంటసాగు చేసిన నెల రోజులకే ఎకరాకు రూ. 20 వేల పెట్టుబడి అయిందని, కోత దశకు వచ్చే వరకు మరో పదివేలు ఖర్చవుతుందని రైతులు అంచన వేస్తున్నారు. పంటలకు సోకిన తెగుళ్లకు సరైన పిచికారి మందులను వాడే విధంగా వ్యవసాధికారులు అవగాహన కల్పించాలని, లేకుంటే తీవ్రంగా నష్ట పోవాల్సి వస్తోంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- వరినాట్ల సమయంలో రైతులు ప్రధానంగా జింకు వాడాలి
- జింకు వాడకుంటే ఎర్ర, అగ్గి తెగుళ్ల వచ్చే ప్రమాదం ఉంది.
- చలి వలన ఎదుగుదల ఉండదు.
- ఆరుతడి పంటల మాదిరిగా వరికి నీళ్ల పెట్టాల్సి ఉంటుంది.
- ఎండల ప్రభావం పెరిగినప్పుడు తెగుళ్ల బెడద తగ్గుతోంది.
- యాసంగిలో ప్రధానంగా వేరు, కాండం తొలుచు తెగుళ్లను రైతులు గమనించాలి.
- తెగుళ్లను బట్టి పిచికారి మందులను వాడితే తగ్గుతుంది

ఎండలు పెరిగితే తెగుళ్లు తగ్గుతాయి..

యాసంగిలో సాగుచేసిన పంటలకు ప్రారంభ దశలో వాతావారణంలో చోటుచేసుకున్న మార్పులతో చలి, మంచు ప్రభావంతో వరికి నష్టం వచ్చింది. నాటు వేసే సమయంలో జింకు వాడితే ఈ తెగుళ్లను నివారించొచ్చు. పంటకు మూడు లేదా ఐదురోజుల తర్వాత నీరు పారేటట్లు చూసుకోవాలి. ప్రస్తుతం ఎండలు పెరగడంతో తెగుళ్ల బెడద కొద్ది వరకు తగ్గుముఖం పట్టింది.

\- శివకుమార్, ఏఓ మరికల్

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాం



విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : విద్యార్థుల అభ్యున్నతికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు సరాఫ్‌నాగరాజు అన్నారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ గడ్డమీది నారాయణరెడ్డి సొంత డబ్బులతో సుభాష్‌రోడ్డులోని పలువురు టెన్త్, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా సామాచార దీపిక పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు నిష్టగా చదువుకోవాలని, సమయం వృథా చేయరాదన్నారు. ఉపాధ్యాయుల సూచలను పాటిస్తూ చక్కటి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, జనార్ధన్, శేషప్ప, హన్మంతు, కాకర్లభీమయ్య, ప్రశాంత్, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, నారాయణ, రవి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

కంకర రోడ్డుతో ఇబ్బందులు



అసంపూర్తిగా కంకర తేలిన రహదారి

నర్వ: మండలంలోని ప్రధాన రహదారి మక్తల్, గద్వాల్ అసంపూర్తి రహదారి పనులను ఎప్పుడు చేపడుతారని ప్రయాణికులు వాపోతున్నారు. గత ఏడాది క్రితం ప్రారంభించిన బీటీరోడ్డు పనులు కంకర వరకే పరిమితం కావడంతో సత్యావార్ నుంచి మిట్టనందిమల్ల వరకు వాహనాల రాకపోకలతో ఒక్కటే దుమ్ము ప్రయాణికుల కళ్లలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా ఇటు గద్వాల్, అటు మక్తల్‌కు వెళ్లే అనేక వాహనాలు, ప్రయాణించలేక అవస్థలు పడుతున్నారు. ఈ పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపివేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ అసంపూర్తి పనులకు నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరుతున్నారు.

నిలిచిన భవన నిర్మాణ పనులు



తళంకేరిలో మధ్యలో నిలిచిన భవన నిర్మాణం

మాగనూర్: మండల పరిధిలోని తళంకేరి, నేరడగం దొడ్డి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేసింది. ఒక్కో భవనానికి రూ. 20 లక్షలు విడుదల చేసింది. ఇంతవరకు బాగానే ఉన్న భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రత్యేక పాలనాధికారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు ఆయా గ్రామాలపై దృష్టిసారించి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మార్మోగిన శివనామస్మరణ



మక్తల్‌లో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు



ఊట్కూరులో మహాపూజలో భక్తులు

మక్తల్: శివనామ స్మరణతో ఆదివారం మాద్వార్‌లోని శ్రీ గట్టు తిమ్మప్ప ఆలయం మార్మోగింది. ఈ సందర్భంగా స్వామివారికి 101 కళశపూజ, మెట్లపూజ, పంచామృతాభిషేకం, బిల్వార్చన, అష్టోత్తర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇతర గ్రామాల నుంచి శివ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని వీరభద్రేశ్వర ఆలయంలో ఆదివారం శివస్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామ పురవీధుల్లో కలశ ఊరేగింపు నందికోల కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జ్యోతిర్లింగాలకు పంచామృతాభిషేకం, అష్టోత్తరం తదితర ప్రత్యేక పూజలను చేసిభభక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నేరడుగం పీఠాధిపతి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, భక్తులు రఘువీర్, ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఊట్కూరు: మండలంలోని తిప్పరాసిపల్లి నుంచి ఇడ్లూరు శంకర లింగేశ్వర ఆలయం వరకు ఆదివారం శివస్వాములు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో చిలుకూరు బాలాజీస్వామి శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాంజీ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలుగా గ్రామస్తులు పాదయాత్ర చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై పాదయాత్రను ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, సత్యం, రామకృష్ణ, సురేష్, ఆనంద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్వ: మండలంలోని కొత్తపల్లికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నల్లారెడ్డి ఆకస్మికంగా గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతిచెందాడు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు సంజీవారెడ్డి తండ్రి నల్లారెడ్డి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ సిబ్బంది నివాళులర్పించారు. ఆయనతోపాటు మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, శరణప్ప, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

శిథిలావస్థలో.. గ్రంథాలయ భవనం



శిథిలావస్థలో పాత గ్రంథాలయం భవనం

మరికల్: విద్యార్థుల యువత మేథశక్తిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన గ్రంథాలయాల నిర్వహణ గాడి తప్పుతోంది. ఏళ్లుగా పాత భవనాల్లోనే కొనసాగుతున్నాయి. శిథిలావస్థకు చేరిన ఎవరూ పట్టించుకోవడం లేదు. మరికల్‌లో పైకప్పు పెచ్చులుండటంతో వర్షకాలంలో నీరంతా గ్రాంథాలయంలోకి వస్తుంది. నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠకులు కోరుతున్నారు. అలాగే నిరుద్యోగులకు కొత్త పుస్తకాలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సింది ఎంతైనా ఉంది.

తవ్వారు.. వదిలేశారు ?



వర్క్యూర్ - నేరగడం మధ్యలో తొవ్విన గుంత

మాగనూర్: మండల కేంద్రం నుంచి వర్క్యూర్, నేరడగం గ్రామాల మీదుగా కొందరు ప్రైవేట్ కేబుల్ నేట్ వర్క్‌కు చెందిన వ్యక్తులు ఇష్టానుషారంగా కేబుల్ వైర్లకోసం తవ్వకాలు జరుపుతుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఈ మార్గంలోని రోడ్డు సింగిల్‌రోడ్డు కావడంతో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి గుంతలో పడే అవకాశాలున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఆదర్శప్రాయుడు కర్పూరి ఠాకూర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ నాయీ బ్రాహ్మణ ఆణిముత్యమని..ఆదర్శ ప్రాయుడని తెలంగాణ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలరాజు అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. కేంద్రం భారతరత్న ఇవ్వడం హర్షణీయమన్నారు. అనంతరం కర్పూరి ఠాకూర్ చిత్రపటంతో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రాములు, కార్యనిర్వాహక కార్యదర్శి రఘు, నాయకులు బస్వరాజు పాల్గొన్నారు.

'స్త్రీల సమాజం' నూతన కమిటీ ఏర్పాటు



ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ విల్సన్

స్టేషన్ మహబూబ్‌నగర్: క్రిస్టియన్‌కాలనీలోని ఎంబీ ప్రార్థనా మందిరం స్త్రీల సమాజం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఏడాది వరకు కొనసాగే నూతన కమిటీలో చైర్ పర్సన్‌గా రత్నమ్మ, వైస్ చైర్ పర్సన్‌గా ఎస్తేరు, కార్యదర్శిగా విజయ, కోశాధికారులుగా సరోజమ్మ, మంజుల, ఎల్డర్స్‌గా ఎంఎల్య, సునీత ఎన్నికయ్యారు. అనంతరం పాస్టర్ విల్సన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తెలుగు పండితుడికి ఘన సన్మానం

కోయిల్‌కొండ: మండల కేంద్రానికి చెందిన తెలుగు పండితుడు జోషి మధుసూదనశర్మను కరీంనగర్‌లో జరిగిన కవిసమ్మేళనంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆయన రాసిన రుబాయిలు శతకము, మధురసుధలు పుస్తకాల ఆవిష్కరణతోపాటు... మహతీ సాహితీ కవి సంగమంలో భాగంగా సాహితీ చక్రవర్తి బిరుదుతో సత్కరించారు.

క్రీడాపోటీల్లో పాల్గొనండి

స్టేషన్ మహబూబ్‌నగర్: అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చేనెల 1 నుంచి 3 వరకు నెహ్రూ యువజన కేంద్రం ఆవరణలో మహిళలు, పాఠశాల, కళాశాలస్థాయి బాలికలకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ ఎస్.సరోజనమ్మ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు 6302908528, 9705313061 నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి



బెల్టులు పొందిన విద్యార్థులతో ప్రముఖులు, షోటోకాన్ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు చదువుతో పాటు కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు గంజి ఆంజనేయులు, డాక్టర్ రాఘవేంద్రకుమార్ అన్నారు. అప్పన్నపల్లిలో ఆదివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటేడూ ఇండియా పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ ఫౌండర్ జి.క్రిష్ణయ్య,చైర్మన్ రవికుమార్ పరీక్షలను పర్యవేక్షించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు



టాలెంట్ టెస్టు రాస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలల్లో ఎస్సెస్సీ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టును వాగ్దేవీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, భయాన్ని పోగొట్టే విధంగా పరీక్షను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు మొత్తం 3,200 మంది విద్యార్థులు హాజరయ్యారని, పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.5వేలు, మూడో బహుమతి రూ.3వేలు ఇస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, నందు, ఈశ్వర్, శ్రీనాథ్, రాధిక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రామన్‌పాడు దారి



ఆత్మకూర్ నుంచి రామన్‌పాడు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముల్లపొదలు

- ముల్లపొదలతో నిండుకున్న రోడ్డు
- గుంతలతో ప్రమాదాలు
- నిధులు పక్కదారి

ఆత్మకూర్: పట్టణం నుంచి రామన్‌పాడ్ ప్రాజెక్టుకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే ఆ రోడ్డు గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో ఇరువైపులా ముల్లపొదలు రోడ్డును కప్పివేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు రోడ్డంతా గుంతలమయం కావడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇది వరకే ముల్లపొదల తొలగింపు, మరమ్మతు కోసం రూ.లక్షల నిధులు మంజూరైన పనులు చేయకుండానే ఆ నిధులను పక్కదారి పట్టించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పీజేపీ అధికారులు స్పందించి రోడ్డను బాగు చేయడంతో పాటు ముల్లపొదలను తొలగించాలని కోరుతున్నారు. కలెక్టర్ స్పందించి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఇష్టంతో చదివితేనే సత్ఫలితాలు

ఆత్మకూర్: విద్యార్థులు ఇష్టంతో చదివితేనే సత్ఫలితాలు సాధ్యమని, బట్టి చదువులకు స్వస్తి పలకాలని ప్రముఖ మానసిక నిపుణుడు, ఎన్ఎల్‌పీ ట్రైనర్ ఎస్ గమనం అన్నారు. ఆదివారం ఆత్మకూర్‌లోని శ్రీవాణిహైస్కూల్లో 9, 10వతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలు వస్తున్నాయని భయపడకుండా.. ధైర్యంగా ఉండి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి దేశం గర్వించేస్తాయికి ఎదగాలని అభిలాషించారు. అలాగే విద్యార్థులు ఒత్తిడిని ఎలా జయించాలి, పరీక్షలకు సన్నద్ధత గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అడ్వయిజర్ టీజీ విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు లత, శ్రీమాలి, విద్యార్థులు పాల్గోన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న గమనం